క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట : నెక్కొండ సబ్‌స్టేషన్‌లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 132/33 కేవీ నెక్కొండ సబ్‌స్టేషన్ పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలన్నారు.

నులిపురుగులతో పిల్లల చదువుకు ఆటంకం



రాయపర్తి(వర్ధన్నపేట): నులిపురుగులు(నట్టలు) పిల్లల్లోని కడుపులో ఉండడంతో చదువులో ఆటంకం కలుగుతుందని ప్రతీ ఒక్కరూ పిల్లలకు ఆల్బెండజోల్‌ను వేయించాలని హెచ్‌ఎం ఎ.వేణు కోరారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు వేయించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ బేతి నిఖిల్, అబ్జర్వర్ రాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పర్వతగిరి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ బాలుర వసతిగృహం అధికారి కంజర్ల రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. హాస్టల్‌లో మొత్తం 100 సీట్లు ఉండగా 25 సీట్లు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. మరో 75 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్నప్రాసన

చెన్నారావుపేట: మండలంలోని ఈర్యతండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పవనకుమారి, అంగన్‌వాడీ టీచర్ సరోజన మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే పౌష్టికాహారాన్ని చిన్నారులు, గర్భిణులు, తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లులు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ గ్రామం రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి వడ్లకొండకు చెందిన మేకల జ్యోతికుమారస్వామి దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు.

బ్యాంక్ మేనేజర్‌కు ఘనంగా వీడ్కోలు



రాయపర్తి(వర్ధన్నపేట): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద యూనియన్‌బ్యాంక్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న మేనేజర్ ఇస్లావత్ నరేశ్‌కు శుక్రవారం ఖాతాదారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్‌లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నరేశ్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. బ్యాంక్ ఉద్యోగులు శ్రీనివాస్, వంశీకృష్ణ, రమేష్, సురేష్, రాజశేఖర్, గ్రామ సీనియర్ ఖాతాదారులు పాల్గొన్నారు.

నేడు ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు

రాయపర్తి : మండలకేంద్రంలోని రైతువేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అయినటువంటి వరదలు, పిడుగులు సంభవించినపుడు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పాడి పశువులను ఎలా కాపాడుకోవాలో అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన గడ్డం కుమారస్వామి ఏప్రిల్ 27న మండల కేంద్రంలో తన ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనిపెట్టి శుక్రవారం ఫోన్ పోగొట్టుకున్న కుమారస్వామికి అందజేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.


దుగ్గొండి: నాచినపల్లిలోని రాళ్లకుంట వద్ద..


చెన్నారావుపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..


నల్లబెల్లి : విద్యార్థులతో యోగా చేస్తున్న టీచర్


నర్సంపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా ఉండాలంటే యోగా చేయాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి, సంగెం మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో యోగా దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని యోగాసనాలు చేశారు.
– సాక్షి, నెట్‌వర్క్


నర్సంపేట : యోగా చేస్తున్న బాలాజీ విద్యాసంస్థల చైర్మన్, ఉపాధ్యాయులు



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న డాక్టర్ వనజ


వర్ధన్నపేట: ఇల్లందలో యోగా చేస్తున్న వెంకటరమణ, తదితరులు


పర్వతగిరి: మండల పరిషత్ కార్యాలయంలో..


నెక్కొండ : యోగా చేస్తున్న విద్యార్థులు


గీసుకొండ : బీజేపీ జిల్లా కార్యాలయంలో..



నర్సంపేట: అక్షరస్కూల్‌లో యోగా ఆకారంలో కూర్చున్న విద్యార్థులు


నర్సంపేట : విజ్‌డమ్ హైస్కూల్‌లో..

అరుంధతి రాయ్‌పై ఉపా కేసు ఎత్తి వేయాలి


మాట్లాడుతున్న పాయం చంద్రన్న

నర్సంపేట: రచయిత్రీ అరుంధతిరాయ్‌పై, ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్‌లపై పెట్టిన్ అన్ లా ఫుల్ ప్రివెంటీవ్ యాక్టు(ఉపా) పేరుతో ప్రాసిక్యూషన్ చేయడాన్ని నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్నచంద్రన్న, గడ్డం సదానందం డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుంధతిరాయ్ కశ్మీర్ సమస్యపై 14 ఏళ్ల కిందట మాట్లాడిన దాన్ని తిరగదోడి ఆమెపై కేంద్ర ప్రభుత్వం అక్రమ ఉపా కేసును బనాయించి వేధించే చర్యలు మానుకోవాలని అన్నారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామిక వాదులను, హక్కుల కోసం ఉద్యమించే వారిపై హింసించే చర్యలను నిలిపివేయాలని కోరారు. నీట్‌పై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని కోరారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారితోనే విచారణ కమిటీ వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో సభ్యులు కొమురయ్య, నర్సింహాచారి, నాయక్, జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, పీడీఎస్‌యూ నాయకులు బి.నర్సింహారాములు, నరేష్, పాల్గొన్నారు.

పొదుపు సంఘంలో కంప్యూటర్ ప్రారంభం


కంప్యూటర్‌ను ప్రారంభిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

నర్సంపేట రూరల్ : మండలంలోని చంద్రయ్యపల్లిలోని చంద్ర పురుషుల పొదుపు సంఘం నూతన కంప్యూటర్‌ను సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వికాస సంస్థ (సీడీఎఫ్) ఆధ్వర్యంలో దుగ్గొండి పురుషుల పొదుపు సమితి పరిధిలో చంద్రయ్యపల్లి సంఘం ఉందని, పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేయాలనే లక్ష్యంతో సీడీఎఫ్ శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బానోత్ రమేష్, పాలకవర్గ సభ్యులు, సంఘ గణకుడు ఏడేల్లి మహేందర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం


అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట: నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు జయ్యారపు అఖిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్ స్పష్టం చేశారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షను సజావుగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ విఫలమైందన్నారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల రోజు ఫలితాలు ఇస్తే ఎవరూ పట్టించుకోలేరని అదే రోజు నీట్ ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుందని, బీహార్, గుజరాత్, హర్యానాలో పేపర్ లీకేజి జరిగిందని ఆధారాలతో సహా బయటికి వచ్చాయన్నారు. అరెస్టు చేసిన వారిలో కొందరు స్పష్టంగా రూ.30లక్షలకు అమ్మినట్లు చెప్పడాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్, ఎన్డీయే నాయకులు ఇమ్మడి రంజిత్, దూపటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ విద్యార్థులకు మోదీ క్షమాపణ చెప్పాలి

నీట్ అక్రమాలపై విద్యార్థులకు ప్రధానమంత్రి మోదీ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరీక్ష పవిత్రతను భంగం చేసిందని, నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని దుయ్యబట్టారు. విద్యా వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని, దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కేంద్ర మంత్రులు ఇప్పటి వరకు నీట్ అక్రమాలపై నోరు విప్పకపోవడం సిగ్గు చేటని తెలిపారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి


మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

చెన్నారావుపేట: నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీలను మూసివేయాలని తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి వ్యవస్థాపకుడు సింగారం ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియక మంచి దిగుబడులు వస్తాయని చెప్పి రైతులకు నకిలీ విత్తనాలు అంటకట్టడంతో మోసపోతూ నష్టపోతున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు రాముగౌడ్, మధు, రాంబాబు, డివిజన్ అధ్యక్షుడు వీరస్వామి, అశోక్ రెడ్డి, మల్లయ్య, సాంబయ్య, సింగిరెడ్డి కుమారస్వామి, నర్సయ్యలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


నర్సంపేట: మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ పద్మప్రసాద్


దుగ్గొండి: లక్ష్మణ్ కుమార్తెలకు ఆర్థికసాయం అందిస్తున్న హనుమత్ భక్తులు

నర్సంపేట : పట్టణంలోని పదో వార్డుకు చెందిన యార్వ మల్లయ్య శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసున్న స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో మామిడాల భిక్షపతి, వలస సత్యనారాయణ, ఆరెపల్లి బాబు, ఎల్లస్వామి, లక్ష్మీనారాయణ, కృష్ణ, మల్లయ్య, మొయిన్‌పాషా, హనుమంత్, నర్సింగం, రాము, తదితరులు ఉన్నారు.

రాయపర్తి: మండలంలోని ఊకల్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన దీకొండ కరుణాకర్ మృతదేహంపై కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. వారివెంట కాంగ్రెస్ మండల నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, సురేందర్‌రెడ్డి, వల్లపు కుమార్, బూడిద రవి, హరినాథ్, పాల శ్రీనివాస్, డీజే శ్రీను, రావుల వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు జిల్లా ధర్మయ్య తండ్రి జిల్లా రాములు, దేవీలాల్‌తండాకు చెందిన గుగులోతు ఈర్యలు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్‌లు మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ప్యాక్స్ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్, వర్దినేని సతీష్‌రావు, ఉన్నారు. అలాగే మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు రాములు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గోన సంపత్, ఏకాంతంపటేల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, వెంకటేశ్వర్, కనకరాజు, బొట్ల రమేష్, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆయన సహచరులు హనుమత్ భక్తులు అందరూ కలిసి సహచర భక్తుడికి అండగా నిలిచారు. తలాకొంత జమచేసి రూ. 36 వేల ను మృతుడి కుమార్తెల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి శుక్రవారం బాండ్‌లను అందజేశారు. అందజేసిన వారిలో హనుమత్ భక్తుల బృందం బాధ్యులు మట్ట రాజు, ఎదుగురి రమేష్‌మూర్తి, పుట్టపాక రాజేందర్, నంగునూరి సాంబయ్య, భాస్కర్, రవీందర్, మ హేందర్, దామోదర్, గిరి, నరేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

చిరస్మరణీయుడు జయశంకర్ సార్


నర్సంపేట : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట: తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో జయశంకర్ 13వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహరాములు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, 1వ వార్డు కౌన్సిలర్ తిరుమల సదానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు నాగిరెడ్డి, 14వ వార్డు అధ్యక్షుడు నాయిని వేణు, బీఆర్ఎస్ పట్టణ నాయకులు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే విశ్వకర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురిమిల్ల సుదర్శనచారి, పట్టణ మాజీ అధ్యక్షుడు దేవోజు సదానందం ఆధ్వర్యంలో మల్లంపల్లి రోడ్డులో జరిగిన కార్యక్రమంలో కొండోజు వెంకటేశ్వర్లు, శ్రీరామోజు మురళి, కృష్ణమూర్తి, గుటోజు నర్సింహాచారి, భాస్కరాచారి, భద్రాచారి, అభినాష్, రవీంద్రచారి, పాల్గొన్నారు.

ఖానాపురం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ భారతి, నాయకులు యాదగిరి, బాలు, రాజు, పూలునాయక్, ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శులు రాంబాబు, శ్రవంతి, పాల్గొన్నారు.

రాయపర్తి: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అశ్రఫ్ పాషా, ఉపేందర్, ఎల్లస్వామి, కిషన్‌నాయక్, భాస్కర్, రవీందర్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో....

మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, ఎండీ అష్రోజ్, చిర్ర మల్లయ్య, గుగులోతు శ్రీనివాస్, రమేశ్, సమ్మయ్య, సుదర్శన్‌రెడ్డి బాబు, నర్సయ్య, వెంకన్న, సాయిలు, రామా, పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కురోజు దేవేందర్, ఎలగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.


ఖానాపురం : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


దుగ్గొండిలో..


రాయపర్తి : బీఆర్ఎస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య


కరుణాకర్ మృతదేహం

రాయపర్తి: కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఊకల్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వడ్డె సందీప్‌కుమార్ కథనం ప్రకారం ఊకల్‌కు చెందిన దీకొండ కరుణాకర్(40) ఈ నెల 19న కడుపులో నొప్పిరావడంతో భరించలేక పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.